కర్ణభారము

భాసమహాకవికృత

కర్ణభారము

గ్రంథకర్త.

విద్వాన్ కోటిపల్లె శివకామేశ్వరరావు

తెనాలి

సర్వాధికారములు శ్రీ. శివకామేశ్వరరావు అధీనములు

ప్రథమ ముద్రణము
దుందుభి, చైత్ర శుద్ధము

త్రిపుర సుందరీ ప్రెస్,
తెనాలి.

శ్రీః

ఉపోద్ఘాతము

అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః
యథాఽస్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే

అగ్నిపురాణే.

కవి సృష్టి. లోకమునకు తేజమును గల్పించినది కవి శక్తి. మన జాతి యున్నతత్వమును ప్రకటించువాఁడు కవి. ఇతని చిత్రలేఖన మితర శిల్పుల చేతల వంటిది కాదు. అసలు చిత్రకారుఁడు కవి; తదితర శిల్పులు పర చిత్రకారులు. ఈ యధిక గుణము సర్వ శిల్పుల యందుఁ గవి యుత్కృష్టుఁడని నిర్ధారించుచున్నది. కవి చిత్రితములు కావ్యములు. ఈకావ్యములు నిటు శాస్త్రపఠము వలనఁ గలుగు ఫలమును సులభముగా మనస్సు నానందమున నోలలాడించుచుఁ బాఠకునకు సమకూర్చును. పటుబుద్ధులుగాని శాస్త్రములను బఠించి యందలి యనన్య వస్తువను గ్రహింపలేరు. కావ్యములన్ననో కుశాగ్రబుద్ధులుఁగూడ స్వల్ప ప్రయాసముచేఁ బఠించుటకును, శాస్త్రైక వేద్యమగు సద్వ

స్తువును గ్రహించుటకును, దద్గ్రహణ తదనుభవముల నవ్యావధికముగా నొందుటకును నుపయోగించును. ఇట్టి వేద్యావేద్యమగు నవాఙ్మానసగోచరవస్తువును స్వస్వానుభవమునగాఁ దెలియఁజేయు కావ్యమును జెప్పు కవి ద్రష్టయు, లోకోత్తేజమును గల్పించువాఁడును, జాతి యున్నతత్వమును సత్రించు వాఁడును నగును. కావ్యరూప సంసారము నందుఁ బ్రజాపతి కవి కాక వేరొండు పురుషుఁడగునా? అందు నీ కావ్యరూప సంసారము అంతు లేనిది. దరిలేని దానికి దరిని గల్పించు మహానుభావుఁడు కవి.

లోకము సాధారణ మానవునకుఁ గన్పించు నట్లు కవికిఁ గన్పింపదు. కవి భావమునందు లీనమై భావప్రపంచమును గల్పించు కొనును; రసమునందుఁ దన్మయుఁడై తదన్యమును గననేరఁడు. కవి తాననుభవించిన మహానందమును వ్యక్తావ్యక్తుఁడై సాధారణ మానవులకు భాషాద్వారమున వినిపించును. ఇట్టుల గానము చేయుచు వినిపించుట లోకులు తనపాటను వినవలయునని కాదు; తాననుభవించిన యానందమును బట్టలేక వాక్కున వెలిఁబుచ్చును. అట్లు వెలిఁబుచ్చుట మనము లోకమునందు నెల్లెడలఁ జూచుచునే యున్నాము. బాలుఁడు హృదయరంజకమగు దానిని జూచినప్పుడు నోట మాట రాకపోయినను దన యానందమును వెల్లడించుచున్నాఁడు. తిర్యగ్జంతువులును దాదృ

శానందమును ప్రపంచించుట సనాతనము మనము చూచుచున్నాము. అట్టియెడఁగవియందు విశేషమేమి యను సందేహము కలుగ వచ్చును. అవును; నిజమే. బాలాదు లవ్యక్తశబ్దములచే ద్రష్టలకును శ్రోతలకును దామనుభవించు సుఖమును గలిగించుచున్నారు. కవులు లౌకికానుభవము కలవారు. తమ యానందమును శాశ్వతమగు నక్షర రూపమునఁ బ్రపంచింతురు. క్షణభంగురము బాలాదులు వ్యక్తముచేయు సుఖానుభవము. కవులు వ్యక్తము చేయునది శాశ్వతము: అంతియేగాక యనుభవపూర్వకము. కవుల యనుభవమును స్మరించినప్పుడెల్ల స్వర్గ్యమునానందరసమున నోలాడించును. అట్టు లసకృత్ స్మరణమున స్ఫూర్తి తన నడకను గవిభావానుకూలముగా మార్చుకొనును. వాల్మీకి యేనాఁటి వాఁడో; ఎప్పుడు రామచరితమును గానొనరించెనో తెలియదు; కాని యాచరితమును నేఁడుపాడినను వినినను మనము తన్మయుల మగుట యెందులకు? సీతను శ్లాఘించుట యెందులకు? రావణుని దూరుట యెందులకు? రాముని వలె పిల్లవాఁడు నుండవలయును; సీత గుణముల గలధరించిన యెలనాఁగ యదృష్టవతి యని లోకము సంచెప్పుకొనుటెందులకు? మన పిల్లలకు వారి పేర్లనే పెట్టికొని పిలుచుట యెందులకు? దీనికంతకుఁగారణము వాల్మీకి. ఆ ఋషిపుంగవుఁడు రామాయణమను ప్రపంచ మొక దానిని సృష్టించెను.

ఆప్రపంచమునందు మనము నివసించుచున్నాము. అట్లయ్యును దీని నిదమిద్ధమని పండితేతరులు గ్రహింప నేరరు.కనుకనే సహృదయులగు పండితు లేమనుచున్నారు! కవి యీ ప్రపంచము నెట్టుల భావించునో యావిధముగాఁ బ్రపంచము పరివర్తించు నని కదా. కావుననే కవ్యధీన మీ జగమని యందురు.

అట్టి విశ్వ పరివర్తయితలగు కవుల యందెవ్వని నామము దైనందిన స్మరణముచేఁ బ్రకాశించుచున్నదో, యెవ్వఁడు ఖండ ఖండాంతర సర్వ కవులయందు నగ్రగణ్యుఁడనియు ననన్యసామాన్యుఁడనియుఁ బ్రఖ్యాతి నొందుచున్నాఁడో యట్టి పవిత్రనాముఁడగు కాళిదాస మహాకవి తన కృతులయందుఁ *ప్రథితయశస్కులని యెవ్వరి నామముల సంస్మరించెనో వారియందొకఁడు భాసమహాకవి. అతఁడు సంస్కృతమున రచించిన రూపకములందొక్కటియగు కర్ణభారమును నాంధ్రమునఁ జదివిఁజూడఁబోవుచు ముందుగా నాకవి చరితమును స్థాలీపులాక న్యాయమున నించుక యెఱుఁగుట సమంజసము; కావున నామహాభాగుని చరితమును గొంచెముగానిట వ్రాసెదము.

---

* ప్రథితయశసాం భాససౌమిల్లక కవిపుత్రాదీనాం ప్రబంధా నతిక్రమ్యవర్తమానకవేః కాళిదాసస్య క్రియాయాం కథం బహుమానః''

మాలవికాగ్నిమిత్రే, ప్రస్తావనాయామ్.

సంస్కృతకవుల కాలవిచారము నేటివఱకు సంధకారబంధురమై యున్నది. భాసమహాకవి వ్రాసిన గ్రంథములలో నన్నిటఁ బ్రసిద్ధికెక్కినది స్వప్నవాసవదత్తమను నాటకము. ఆనాటక విధానము ననుసరించి యనేక కృతులు కన్పడుటచే నవియు భాసకృతములని సర్వజనాంగీకృతము. అందుఁ గర్ణభార మొకటి. ఈ కవి వ్రాసిన నాటకములందు స్వప్నవాసవదత్తమును బూర్వకవులు నాలంకారికులు నితరులును సంస్మరించిరి. ౧ అమరకోశ టీకా సర్వస్వమున సర్వానందులును, ౨ భరతనాట్య వేదవివృత్తియందు నభినవగుప్తపాదులును, ౩ ఆనందవర్ధనాచార్యులు ధ్వన్యాలోకమున ౪ సూక్తిముక్తావలియందు రాజశేఖర కవియు ౫ హర్షచరితమున భట్టబాణుఁడును సంస్మరించుటచే వీరికిని, మాలవికాగ్నిమిత్ర

---

౧. స్వపతిమాత్మసాత్కృత్య ముదయనస్య పద్మావతీ పరిణయోద్ధ శృంగారః స్వప్నవాసవదత్తే, తృతీయ స్తస్యైవ వాసవదత్తా పరిణయః కామశృంగారః”

౨. క్వచిత్క్రీడా యథా స్వప్నవాసవదత్తాయామ్”

౩. శరచ్ఛశాంకేతి స్వప్ననాటకస్థం పద్యముదాహరతి.

౪. భాసనాటకచక్రేఽపి చ్ఛేకైః క్షిప్తే పరీక్షితుం । స్వప్నవాసవదత్తస్య దాహకోఽభూన్న పావకః,

౫. సూత్రధారకృతారంభైర్నాటకైర్బహుభూమికైః । సపతాకైర్యశో లేభే భాసో దేవకులైరివ.

౮

మున లోఁగడఁజూపిన కాళిదాసుని స్మరణవాక్యమునుబట్టి యీ కవికిని భాసుఁడు పూర్వుఁడని తేలుచున్నది. ఇఁక నితఁడిన్నిసంవత్సరముల నాఁటివాఁడనుటకు నాధారములు లేమింజేసి యీ చర్చ వదలుచున్నాము.

౯

భాస మహాకవి తన వ్రాయఁబోవు రూపకమునందాదిని "నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించు" నని వ్రాసి పిదప ధ్యాన శ్లోకమును జెప్పుట సామాన్యముగాఁ గన్పడుచున్నది. ఇది నాటకలక్షణమునకు వ్యతిరేక మార్గమునను న్నదని కొందఱి యభిప్రాయము. ఈ యభిప్రాయమును గారణముగాఁగొని రూపకలక్షణకారులకుఁ బూర్వుఁడని వీరి వాదము. భాసుని నితరకారణముల బలమున రూపకలక్షణకర్తలకుఁ బూర్వుఁడన్న నవచ్చును గాని యీ కారణమువల్ల నట్లనుటకుమాత్రము వీలులేదని మా విజ్ఞాపనము. నాంది కవికృత్యము కాదనియు, సూత్రధార నిర్వర్తనీయ మనియు రూపక లక్షణగ్రంథములు వేనోళ్ళఁ జాటుచున్నవి. ౧ "ఆదిని బూర్వరంగమును విధించి సూత్రధారుఁడు వెడలిపోయిన పిమ్మట నట్టివాఁడే నటుఁడొకఁడు ప్రవేశించి కావ్యము నా

---

౧. పూర్వరంగం విధాయాదౌ సూత్రధారే వినిర్గతే। ప్రవిశ్య తద్వద రః కావ్యమాస్థాపయేత్॥ దశరూపకే.

స్థాపింపవలయును"నియు ౧ "రంగద్వారము నారంభించి కవి చేయవలయునని యుండుటచే, బూర్వ గ్రంథములయందు నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించునని వ్రాసిన పిదపఁ గాళిదాసు స్తుతిపద్యమును వ్రాసినట్లులున్నదని"యు, ౨ "ఎక్కడ నాందికలదో యక్కడ రంగద్వారము లేదు; కాని యక్కడ తంత్రముచే నదియే రంగద్వారము; ఎక్కడ రంగద్వారము కలదో నాంది లేదో యక్కడదియే ఫలబలానుమేయమని"యు నాలంకారికులు చెప్పుచుండఁగా భాస మహాకవి మొదట నాందిని వ్రాయక "నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించున్నాఁడ"నుటలో రూపకలక్షణ కరణకాలమునాఁటికి భాసుఁడు పూర్వుఁడనుట ప్రమాదము.

కవులందఱు సూత్రధారుని నిష్క్రమణానంతరము "ఇది ప్రస్తావన"మని వ్రాయుదురు. భాసుఁ "డిది స్థాపక"మని

---

౧. ఉక్తంచ రంగద్వార మారభ్యకవిః కుర్యాదిత్యాది। అతఏవ ప్రాక్తన పుస్తకేషు నాంద్యంతే సూత్రధార ఇత్యనంతరమేవ వేదాన్తేషు (మాలవికాగ్నిమిత్రే కాళిదాసః) ఇత్యాది శ్లోక లిఖనం దృశ్యతే। సాహిత్యదర్పణే.

౨. తథాచ యత్రనాంద్యస్తి రంగద్వారనాస్తి, తత్ర తన్త్రేణ సైవ రంగద్వారమ్। యత్రరంగద్వారమేవాస్తి, నవాన్దీతత్రసాఫలబలానుమేయా. రామచరణతర్కవాగీశ భట్టాచార్యః।

వ్రాసినాఁడు. ఇదియు రూపకలక్షణమునకు వ్యతిరేకమని కొందఱభిప్రాయపడుచున్నారు. "మొదట పూర్వరంగమును విధించి సూత్రధారుఁడు వెడలిపోయిన పిమ్మట నట్టివాఁడే నటుఁ డొకఁడు ప్రవేశించి కావ్యము నాస్థాపింపవలయు" నను శ్లోకమునకుఁ దత్కర్తయే వివరణమును వ్రాయుచు ౧ "ఆకావ్యార్థ స్థాపనవలన (ననఁగా) సూచనమువలన స్థాపకము" అని వ్రాసినాఁడు. దీనినే ప్రస్తావన యనియు, స్థాపన యనియు, స్థాపకమనియు ననేక నామముల వ్యవహరించుచున్నారు కాని వేఱుకాదని మేము విశ్వసించుచున్నాము.

౨

కర్ణుని కర్ణముల భారమును దొలఁగించు నీ రూపకమునందుఁ బ్రధాన పాత్రము కర్ణుఁడు. ఇతఁడు దుర్యోధనుని కుడిబుజమై భీష్మద్రోణుల యనంతరము కౌరవవాహిని నడుపుచుండెను. పాండవుల బలములు పెచ్చుపెరిగి మేనులు మఱచి యుద్ధము చేయుచుండెను. పోరు ఘోరమయ్యెను. కర్ణుని పొడ రాజరాజున కగుపడలేదు. తాను పరబలములతోఁ బోరుటకు వెడలుచుఁ గర్ణునకుఁ ద్వరఁగా రమ్మని వార్త నంపెను. ప్రాప్తకాలుఁడగు కర్ణుఁడు లోలోఁ గలుగు నాందోలనము నాపికొని

౧ స చ కావ్యార్థ స్థాపనాత్ సూచనాత్ స్థాపకః। దశరూపకే.

యుత్సాహమును పెచ్చికొని వీరాలాపములతోఁ బ్రవే
శించును.

ఇప్పుడు కర్ణునకు గురుఁడగు పరశురాముని శాపము మనస్సు
నఁ గాడఁబాఱె యిప్పటి కప్పుడు గురుశాపము తగిలినట్టులఁ ద
ద్వృత్తాంతమంతయు నొక్కమాఱు జ్ఞప్తికి వచ్చెను. హృదయ
మున నావృత్తాంతము దాఁగుట కవకాశ మిఁక నతనికి లేదు
వాటనే సారథియగు శల్యున కది తెలియఁజెప్పెను. ఈ శాప
మునకు సన్నిహిత కారణమేమి ? గురుఁడు తన తొడ నుపధా
నముగాఁ జేసికొని నిద్రించుచుండఁగా నొక పురుగు తొడ
క్రిందఁ జేరి తొలిచియుఁజొచ్చెను. గురుని నిద్రాభంగమును
సహింపని వీరుఁడగు కర్ణుఁడు పురుగు పెట్టు బాధను సహించె
ను. స్వహాని పరహానికంటె శ్రేయమను వీరుఁడైన కర్ణుఁడు
గురుని శాపమునకుఁ బాల్పడెను.

అస్త్రములు స్ఫురింపక పోయినను విషాదమును గొనక
రణమునకుఁ బోవునెడల వీరునకుఁగలుగు నుత్సాహ మీ
నాఁడు స్వతఃసిద్ధముగా వీరుఁడగు కర్ణునకు లేదు; విధురత్వము
కర్ణు నలముకొనెను. ఈ వైధుర్యము కలుగుటకుఁగారణము తోఁ
బుట్టుల మీఁదికి యుద్ధము చేయ బోవుట వలననా? ఏమో!
పాండవులఁ జంపుదమన్నఁ దల్లిపలుకులు జ్ఞప్తికి వచ్చుచున్నవఁట.

చేఁతినిండ యుద్ధము కల్గినది కదా యనిన గురుని శాపమువల
న బాణముల ప్రయోగోపసంహార మంత్రములు జ్ఞప్తికి వచ్చుట
లేదఁట.

కర్ణుఁడు మరల వీరుల కుచితమగు నుత్సాహమునంది పాండ
వబలములపైకి దుముక యత్నించెను. ఇంతలో నొక యాచకు
ని కంఠధ్వని వినఁబడెను. ఈవినఁబడిన దెవరికి ? దానకర్ణునకు.
దానము కర్ణునందు సార్థకమందురు. అట్టివాఁడు కపుక నే
దుర్యోధనునకు శరీరదానముచేఁ గింకరుఁడయ్యెను. తల్లికి
వాగ్దానముచేసి పాండవులకుఁ బులితో నుదొడిగిన మేకఁవై
యుద్ధభూమిని సంచరించెను. గురు నిదాఘభంగ మోర్వలేక
పురుగునకు రక్తమాంసాదుల నర్పించి దాతయయ్యెను.
దుర్యోధనునకు శరీరము దానము చేయుటవలన సూర్యపుత్రుఁ
డయ్యుఁ గింకరుఁడై మెలుకపనుటకు సమయము కల్గినను
స్వజన్మరక్షణమును జేసికొని సూతమరణము నందెను. తల్లికి
మాట యిచ్చుటచేఁ జేఁజిక్కిన పాండవులను నర్జునుఁడు దక్క
తక్కినవారిని నులుమక శత్రువులకు బలమును గలిగించిన
వాఁడై తన నాశము ననుభవించెను. గురునికొఱకు పురుగు
నకు స్వరక్తము నొసఁగియు, గురుశాప మనుభవించెను.
అనఁగాఁ గర్ణుఁడు స్వనాశకారణములకైన సమ్మతించువాఁడు
గాని దాన వీరుఁ డను మాటకు భంగము రానీఁడు. ఇట్టి

కర్ణునకు యుద్ధాభిముఖుఁడై పోవునప్పుడు యాచకుఁడు కన్పించి నే నిఁక నతేఁడు యుద్ధముమాట లెక్కపెట్టునా ? యాచకుని ముందు పరితుష్టునిఁ జేసి యంపనిది యతనికి మనశ్శాంతి యెక్కడ ? ముందు యాచకునకు నమస్కరించి దీర్ఘాయుష్మంతుఁడగుటకంటె యశస్కాముఁడగుట శ్రేష్ఠమని నిర్ధారించుకొని మీ కేమికావలయునని యాచకు నడుగకయే తన వశమందుండు వాని ననేకముల నిచ్చెదనని యెన్నిటిఁ జేర్కొనినను నతేఁడు వాని నవసరము లేదనఁగాఁ దుదకుఁ బ్రాణముల నిత్తుననియె. దానికా కుహనాయాచకుఁడు భయమభినయించెను. పిమ్మటఁ గర్ణుఁడు తన ప్రాణములకంటె మిన్నయగు కుండలముల నిచ్చి యా యాచకుని సంతుష్టునిఁ జేసి పంపెను. ఈ కుండలముల హరించినది యాచకరూపముననున్న యింద్రుఁడు. ఈ కుండలములతోఁ గర్ణుని ప్రాణములు పోయినట్టులే. ఈ సంగతి కర్ణునకుఁ దెలియును; కాని కర్ణుఁడు దానవీరుఁడు ఇట్లు కుండలముల గ్రహించిన యింద్రుఁడు కర్ణునకు బ్రాహ్మణుని ద్వారా శక్తినంపఁగా దాని నిచ్చినదానికిఁ బ్రతిగాఁ దానవీరుఁడగు కర్ణుఁడు గ్రహింపక బ్రాహ్మణవచన మతిక్రమింపఁగూడదను ధర్మమునకు బద్ధుఁడై గ్రహించెను. పిమ్మట యుద్ధము జ్ఞప్తికివచ్చి యచ్చటికి వెడలెను. ఇట్టి దానవీరుఁడగు కర్ణుని లోకమునకు భాసమహాకవి యీ చిన్న రూపకము

ద్వారా తెలిపెను.

ఇఁక నీరూపకమందలి రసము వీరమని మేము చెప్పనవసరములేదు. ఇంత నిపుణముగాఁ గథా సంవిధానము చేయు మహానుభావుఁడు భాసకవి. కనుకనే సర్వకవ్యగ్రగణ్యుఁడగు కాళిదాసుఁడును భాసుని సంస్మరించె. సహృదయులు భాసుని కవితామహిమను బొగడుటకు మేమెంతవారమని యింతటితో నిందలి గుణముల గ్రహింతురని ప్రాజ్ఞులకు విన్నవించు చున్నాము.

స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు.

ఓమ్ తత్సత్.

తెనాలి,
దుందుభి, చైత్రశుద్ధము.

కోపల్లె శివకామేశ్వరరావు.

శ్రీరస్తు

గణేశాయ నమః

మేధా దక్షిణామూర్తయేనమః

కర్ణభారము.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించుచున్నాఁడు]

సూత్రధారుఁడు

నరహర్యక్ష సమీక్షణభ్రమిత కాంతామర్త్యదైతేయ ని
ర్జరసందోహ రసాతలుండు నఖ తీక్ష్ణప్రహారదనీ ఖండితా
సుర వక్షఃస్థలకుండు దేవరిపుదోశ్శుంభద్బలాకర్షి శ్రీ
ధరుఁ డెల్లప్పుడు మిమ్ముఁ బ్రోచుతను నిత్యశ్రీలగల్పించుచున్.

ఆర్య మిశ్రులకు విజ్ఞాపించెదను. ఏమిది ! విజ్ఞాపింపనున్న నాకేదో ధ్వని వినఁబడుచున్నది ! ఏమో చూచెదను.

[నేపథ్యమున]

ఎవరక్కడ ?   మహారాజగు సంకేశ్వరునకు నివేదింప వలసినది.

సూత్రధారుఁడు

తెలిసినది.

పోరు ఘోరమగుచు భూపురందరుఁడైన
కౌరవేశు నాజ్ఞఁ గర్ణు తోడ
విన్నవించుచుండె భృత్యుఁడొక్కఁడదె
తోట్రుపాటుతోడ దోయిలొగ్గి.

[సూత్రధారుఁడు నిష్క్రమించును]

ఇది స్థాపకము.

(అంత భటుఁడు ప్రవేశించుచున్నాఁడు)

భటుఁడు

యుద్ధకాలము సమీపించినదని యంగరాజునకు విన్నవింపుఁడు.

అదె నగుమోములం గరి రథాశ్వములెక్క నరేంద్రసింహులీ
యదనునఁ బార్థకేతు నెదుటట్టి పొసర్చెఁ సింహనాదముల్

క్రిములని శత్రుప్రహారాంకృతులఁ బెంపగు నారణభూమిఁ జొచ్చి పోరఁ
గద జగదేకవీరుఁడగు కౌరవనాథుఁడు నాగకేతుఁడై.

[ముందున కేఁగి చూచి] సమయోచితవేషుఁడై శల్యరాజు తోఁగూడి స్వగృహమునుండి యిటుగో యాగరాజటకే వచ్చుచున్నాఁడు. పరాక్రమవంతుఁడును యుద్ధోత్సవప్రముఖుఁడునగు నితని కెన్నఁడు లేని మనస్తాపము కలిగెనందులకో?

అనిమొన నుగ్రకీర్తి విశదాత్ముఁడు వీరగణాగ్రగణ్యుఁడై
యనుపమబుద్ధిశాలి మొగమందున దుఃఖము పోల గ్రీష్మకాలం
బున మొయిలడ్డమై తలఁగొచెడు సూర్యుఁడో నాఁగనిత్తెఱఁ
గసఁబడు స్వప్రభావరుచి కల్గిన కౌరవమూర్తి కృష్ణుఁడా.

ఎదుటకుఁ బోయెదను. [నిష్క్రమించుచున్నాఁడు]

(పైనఁజెప్పిన విధముగఁ గర్ణశల్యులు ప్రవేశించుచున్నారు)

కర్ణుఁడు

మామక బాహుముక్తశితమార్గణమార్గగతావనీపతి
స్తోమము జీవశేషమయి పోవుచునో కో మఱలెరణాంగణాం
బికమునఁ బార్థుఁజూచెదనయేని గురుప్రభులెల్లవారికి
న్నేమదముఱ ఘటించెద మహోన్నత విక్రమశాలినయ్యెదన్.

శల్యరాజా! అర్జునుఁడున్న యెడకు మనరథమును బోనిమ్ము.

శల్యుఁడు

మంచిది. [త్రోలుచున్నాఁడు]

కర్ణుఁడు

ఔరా!

వారణ కుంభముల్ వగుల వ్రయ్యలుగా రథరథ్యసారథుల్
స్ఫారబలంబు కల్మి నిరువాగును నొంకోరు మీఱఁ చచ్చుచుం
బోరెడు యుద్ధభూముల యముండితిఁ జేయఁగ విక్రమించు నా
కీరణ కాలమందు జనియించెను నీవిధురత్వమేలకో.

[స్వగతము] ఎంతకష్టము!

పాండు మహీశుభార్య కుంతి గర్భమునఁ బుట్టి
తెలియఁబడితి జగమున రాధేయుఁడనఁగ
ధర్మరాజాది పాండుసంతానమెల్ల
నాకుఁదోఁబుట్టులేకద న్యాయ్యమరయ.

సమయంబబ్బెను లబ్ధశోభనము దోస్సారప్రభావప్రకా
శము సేయంగను, గాని యియ్యెదనునన్ శస్త్రంబులై శిక్షితా
స్త్రము లెల్లన్ స్ఫురియింప వయ్యెడిని; దుర్వారప్రతాపంబు చూ
పుమటన్ వారణసేయు మాతృవచనంబుల్; ప్రాగదృష్టంబెహో.

[ప్రకాశముగా] ఓ మద్రరాజా ! నా యస్త్రవృత్తాంతమును చెప్పెద. వినుము.

శల్యుఁడు

నాకా సంగతి వినవలయుననియే యున్నది.

కర్ణుఁడు

మున్నొకనాఁడేను పరశురాముని కడ కేఁగితిని.

శల్యుఁడు

అప్పుడేమయ్యెను ?

కర్ణుఁడు

అప్పుడు

పరశువు ధరించు వాని శంపాలతాక
సలజాంగకలాపుని క్షత్రవీరయముని
మునివరుని భృగువంశకేతుని నెఱింగి
వందనము చేసి నిలిచితి వారి కడను.

శల్యుఁడు

తరువాత నేమి జరిగినది ?

కర్ణుఁడు

అంత నతఁడు నన్నాశీర్వదించి నీ వెవఁడవు; ఇచటి కేల లకు వచ్చితివని యడిగెను.

శల్యుఁడు

అనంతరము ?

కర్ణుఁడు

స్వామీ ! మీ శుశ్రూషవలన, సకలాస్త్రసంపన్నుఁడ నగుటకు వచ్చితి నంటిని.

శల్యుఁడు

అప్పు డతఁ డేమనెను ?

కర్ణుఁడు

బ్రాహ్మణులకు మాత్ర మస్త్రము లుపదేశింతును; క్షత్రియులకు నేర్పనని యా మహానుభావుఁ డనియెను.

శల్యుఁడు

వారికి క్షత్రియులపైఁ బూర్వవైర మున్నదియేకదా ! తరువాత నేమయ్యెను.

కర్ణుఁడు

నేను క్షత్త్రియుఁడను గానని చెప్పి వారికడ ధనుర్వేద మభ్యసించితిని.

శల్యుఁడు

మంచిది. పిమ్మట !

కర్ణుఁడు

అట్లు విద్యాభ్యాసము చేయుచుండఁగా నొకనాఁడు ఫల మూల సమిత్కుశ కుసుమాహరణార్థము పోవు గురుని వెంట నేనును బోయితిని. ఆ యడవిలోఁ దిరుగుటచే నలసి గురుఁడు నా తొడపై నిదురించెను.

శల్యుఁడు

అప్పుడేమయ్యెను ?

కర్ణుఁడు

అంతట

వజ్రిముఖమను క్రిమి దైవ వశము వలనఁ
దొలిచి బాధింపఁజొచ్చె నా తొడను శౌరి;
భంగమగు గురునిద్రయనే భయము వలన
వ్యథను సహియించి తపుకు ధైర్యమున నేను.

అంత నా గురువు

నెత్తుటి తడి మేనున్ గని నా
వృత్తము సాంతముగ నెఱిగి యెక్కుడి కోపం
బెత్తెనో ! నీ యస్త్రంబులు
మత్త ! సమయ విఫలములగు మచ్ఛాపమునన్.

అని యనియెను.

ల్యుఁడు

ఆహా ! ఎంతకష్టమునకుఁ బాలైతివి !

కర్ణుఁడు

ఇపుడా యస్త్రవృత్తాంతమును బరీక్షించెదను. [అట్లుచేసి] ఈ యస్త్రములు నిర్వీర్యములుగాఁ గన్పడుచున్నవే ! ఇది యింగాక

దైన్యమునఁ గన్నులను మూసి తడఁబడుచును
వశముఁ దప్పియున్నది హయవ్రాత మదిగో;
సప్తపర్ణ మద సుగంధి సామజములు
యుద్ధ విముఖతఁ గుల్లుచు నుండె నవిగో !
శంఖ దుందుభులును మ్రోయుటలేదు !

శల్యుఁడు

అక్కటా ! ఎంత కష్టము !

కర్ణుఁడు

మద్రాధిపా ! విషాదపడియెదవేల ?
చచ్చిన స్వర్గం బబ్బును
హెచ్చగు విఖ్యాతి పగఱ నేడ్తెర గెలువన్
బొచ్చెము లేదింటను;
వచ్చునె నిష్ఫలము పోర భటులకు నెందున్.
మఱియు
నను రక్షింపఁగలయ నెడ
రణమందునను బహుగతుల రాజిలు హయముల్
ఘన కాంభోజ కులజములు
పెనుకాఁపగుచును సుపర్ణవేగము లరయున్.

గో బ్రాహ్మణులకు సుఖమగుఁగాత. పతివ్రతలకు మంగళమగుఁగాక. సంగ్రామమున వెనుకంజవేయనివారికి సుఖమగుఁగావుత. ప్రాప్తకాలుఁడనగు నాకక్షయ మగునుగాక.
ఓ వీరులారా !
ఓరువరాని పాండవచమూత్కారము శౌరబోలక, సద్గుణాకారుని ధర్మపుత్రుఁ జెరఁగొని పార్థుని నా దవాగ్నిమద్దారుణ శస్త్రజాలముల దండితుఁజేసి, సమీరాకరంగమునఁ జేరఁగఁ ద్రోవనేతు హాతసింహావనంబును బోలె నిర్యోషణ.
శల్యరాజా ! రథమెక్కుదము.

శల్యుఁడు

మంచిది [ఇద్దఱు రథమెక్కుటను నటించుచున్నారు]

కర్ణుఁడు

శల్యరాజా ! యర్జునుఁడున్న యెడకు మన రథమును బోనిమ్ము.

[నేపథ్యమున]

ఓయీ ! కర్ణా ! నిన్నొక గొప్ప యర్థముకు యాచించుచున్నాను.

కర్ణుఁడు

ఔరా ! ఆ కంఠధ్వని యెంత గంభీరముగా వినఁబడుచున్నది.

విమల ధామాస్పదుండతఁడు విప్రుఁడె కేవల మాప్రభావుఁడ
గము నొకదాని వేఁడెడు పఠింబులె నాకు శ్రవస్సుఖంబులై
ప్రమదమొలర్చు ధీరమధురస్వరముం విని యూర్ధ్వకంఠక
స్తములయి చిత్రితంబులన ప్రాప్పడియుండెను జాకుదిక్కృముల్.

ఆ బ్రాహ్మణుని పిలువుము. కాదు కాదు. నేనే పిలిచె దను. ఓ బ్రాహ్మణోత్తమా ! ఇటు రండు.

[బ్రాహ్మణ రూపమున నింద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు]

ఇంద్రుఁడు

ఓ మేఘ బృందమా! మీరు సూర్యుని వలన నిమ్ముకొల్లు నిచ్చి పోఁదగును. [కర్ణుని సమీపించి] ఓయి కర్ణా ! నిన్నొక గొప్పయర్థమును యాచించుచున్నాను.

కర్ణుఁడు

స్వామీ! సంతోషము.

రాజమౌళిరత్నరంజిత పాదుఁడై
ధరఁ గృతార్థుఁడనఁగఁ బరగినట్టి
విప్రపదరజః పవిత్రశీర్షుఁడు కర్ణుఁ
డిదె తమకు నమస్కరించుచుండె.

ఇంద్రుఁడు

[స్వగతము] ఇప్పుడు నేనే మామునా? దీర్ఘాయుష్మంత యందునా? దీర్ఘాయువుఁడగును. ఏమియు ననకుందునా! మూఢుఁడ వని నన్నుఁ బరిభవించును. ఈ రెండు తెఱఁగులుఁ దప్పు. మఱేమి చేయుదును? ఆ! తోఁచిన దొకటికదే. [ప్రకాశముగా] సూర్యచంద్ర హిమవత్సాగరులవలె నీ కీర్తి వర్ధిల్లునుగాక.

కర్ణుఁడు

స్వామీ! దీర్ఘాయుఁడవు కమ్మని యనకుంటి వేల ! అప్పను. ఇదియే శోభనము. ఎట్లన

ధర్మ మార్జింపవలయు యశ్శమునఁ బరుఁడు
పార్థివశ్రీ భుజంగ జిహ్వాగ్రపలము;
కాపుఁ బ్రబల [illegible],
మొకటి సతతేంద్రియ సుఖ ఘటన ముగ్ర వృష్టము.

ఆర్యా తమ కేమి కావలయును !

ఇంద్రుఁడు

నే నొక గొప్ప యర్థమును యాచింపవచ్చితిని.

కర్ణుడు

మీ కోరిక నెరవేర్చెదను.

అవని సురవర్య! తృప్తవత్సాను యాంత
మమృతకల్ప సుక్షీర ధారాభివర్షి
ణై పవిత్రమై కనకశృంగాంచితమయి
యొప్పు కోరదగిన గోసహస్రమిత్తు.

ఇంద్రుడు

గోసహస్రమా! ఒక ముహూర్తము పాలు త్రావెదను.
కర్ణా! నా కది యక్కఱ లేదు.

కర్ణుడు

అట్లైన దీనిని వినుము.

ఘన తురగ సమానములు స
జ్జనాథ మాన్యములు రాజ్యరమకు నగునా
ఘనములు కాంభోజభవము
లనిలరయమ్ములు తురగ సహస్రము లిత్తున్.

ఇంద్రుఁడు

అశ్వములా! యొక ముహూర్త మెక్కెదను. కర్ణా! నా కవి యక్కఱ లేదు.

కర్ణుఁడు

అవియు నవసరము లేనిచో దీనిని వినుము.

మదధారావిలగండభాగములఁ గ్రమ్మన్ షట్పదవ్రాత మం
బుదగంభీరరవంబులన్ రిపుదళంబుల్ బూఁకిఁ బుచ్చి భూ
భృదముల్ నాఁగఁ జరించి శాతదశనస్ఫీతాస్యులై యొప్ప నున్
న్మదమాతంగసహస్రమి చ్చెదను సమ్యగ్భక్తి మీకిమ్మెయిన్.

ఇంద్రుఁడు

ఏనుఁగులా! ఒక నిముస మెక్కెదను. కర్ణా! నా కవి యక్కఱ లేదు.

కర్ణుఁడు

అవియును నవసరము లేదా! దీనిని గొనుఁడు. అపర్యాప్త కనక మిచ్చెదను.

ఇంద్రుడు

గ్రహింతును. కర్ణా! గ్రహింతును. ఇక వెళ్ళెదను.
[కొంచె మేగి వచ్చి] ఓయి కర్ణా! నా కిది యక్కర లేదు.

కర్ణుడు

ఈ భూమిని జయించి మీ కిచ్చెదను.

ఇంద్రుడు

ఈ భూమితో నేమి చేయుదును!

కర్ణుడు

అట్లైన మీ కగ్నిష్టోమ ఫల మిచ్చెదను.

ఇంద్రుడు

అగ్నిష్టోమ ఫలముతో నేమి ప్రయోజనము?

కర్ణుడు

నా శిరము నిచ్చెదను.

ఇంద్రుఁడు

ఆ-ఆ ! ఎంతమాట వింటిని ! [వణఁకును]

కర్ణుఁడు

భయపడవలదు. భయపడవలదు. ఇంకొకదానిని వినుము.
నవనవకాంతి నాకు జననంబగు నప్పటి నుండి పోషించుచు
న్నవి నను దేవదానవసహస్రము తాఁకినఁ జట్లుకుండ నీ
కవచము కుండలంబులును గానుకఁగా నిడి యిచ్చువాఁడ మీ
వసరమేని వైకొని కృతార్థత నన్ను ననుగ్రహింపుఁడీ.

ఇంద్రుఁడు

[సంతోషముతో] ఇమ్ము వానినిమ్ము

కర్ణుఁడు

[స్వగతము] ఇదియే యితని కోరిక. ఇది కపటముల ప్రోవగు కృష్ణు నుపాయము కావచ్చును. కాదు. అతఁడే యితఁడు. అన్నదానిని గుఱించి దుఃఖించుట యుక్తముకాదు. ఇందు సంశయింపనేల [ప్రకాశముగా] గ్రహింపఁదగును.

శల్యుఁడు

అంగేశ్వరా ! నీవవి యీయఁగాకు మీయకుము.

మద్రాధిపా ! యోధులకు వారింపవు. చూడుము.

కాల పర్యయమునఁ శిక్ష క్షయము నొందు;
పెరుఁగును సుబద్ధమూలముల్ వృక్షములును;
లవణ నీరాశియగత జలమ్ము లింకు;
నిచ్చినది పెట్టినది యెప్పుడు నగుచుండు.

కావునఁ బరిగ్రహింపవలసినది. [తీసి యిచ్చుచున్నాఁడు]

ఇంద్రుఁడు

[గ్రహించి] ఇవి గ్రహించితిని. [స్వగతము] సర్వనిలింపుల సమక్షమున నర్జున విజయార్థము మున్న నే నన్న దిప్పు డనుష్ఠించితిని. ఇఁక వైరానలతప్తులగు కర్ణార్జునుల యుద్ధవిశేషమును జూచెదగాక.

[నిష్క్రమించును.]

శల్యుఁడు

అంగేశ్వరా ! నీవు వంచితుఁడవైతివి.

కర్ణుఁడు

ఏవనిచేత ?

శల్యుఁడు

ఇంద్రునిచే!

కర్ణుఁడు

కాదు కాదు. ఇంద్రుఁడే నాచేత వంచితుఁడయ్యెను. ఎట్లన
వేలుపుఱేఁడు దైత్య భుజవీర్య వినాశకుఁడుగ్ర సురద్విపా
స్ఫాలన కర్కశాంగుళియు బ్రాహ్మణయజ్ఞహుతావహతృప్తిఁ గొనం
జాలు కిరీటవంతుఁడుఁ బ్రశస్తయశస్కుఁడుఁ బాకశాసనుం
డేలలి నిచ్చుదానమునకే చెయిసాఁచి కృతార్థుఁడయ్యెఁగా.

[దేవదూత బ్రాహ్మణరూపమునఁ బ్రవేశించుచున్నాఁడు]

దేవదూత

ఓ యంగేశ్వరా ! కవచకుండలగ్రహణపశ్చాత్తాపుఁడగు పురందరుఁడు నిన్ననుగ్రహించెను. పాండవులయం దొకనిని వధించుటయం దమోఘమగు విమలయను నామముగల యీ శక్తిని గ్రహింపుము.

కర్ణుఁడు

ఇచ్చినదానికి బదులు గ్రహింతును.

దేవదూత

నేను బ్రాహ్మణుఁడను. నామాటవలన దీనిని గైకొనుము.

కర్ణుఁడు

బ్రాహ్మణ వచనమందువా? వారిమాట నింతవఱకు నే నతిక్రమింపలేదు. ఎప్పుడాయస్త్రము నాకు లభించును.

దేవదూత

స్మరించినప్పుడు.

కర్ణుఁడు

చిత్తము. అనుగ్రహింపఁబడితిని.

దేవదూత

మంచిది. [నిష్క్రమించుచున్నాఁడు]

కర్ణుఁడు

శల్యరాజా! రథమారోహింతుమా?

శల్యుఁడు

మంచిది. [రథారోహణము నటించును.]

కర్ణుఁడు

ఏమో శబ్దము వినఁబడుచున్నది. ఏమది !
ప్రళయము నాఁటి సాగరము భంగిగ [illegible] నాఁడు [illegible]
[illegible] కృష్ణునాదమది కాదది శల్యుఁడ [illegible]
[illegible] యుద్ధమునకు [illegible] గోవిం [illegible]
[illegible]ముగ నిప్పుడా కొలఁది బాహుజుపు యుద్ధము సేయ [illegible]
శల్యరాజా ! ఇఁక నడ్డునఁడున్న నొడికు [illegible] విధమునఁ
[illegible]నిమ్ము.

శల్యుఁడు

భరతవాక్యము.

ఎప్పుడుఁ గలుగుత సంపద లెల్లయెడల
నెల్లకడల నాపదలు నశించుఁగాత
రాజగుణముల ప్రోవయి రాజొకండె
మనలఁ బాలించుఁ గావుత మాన్యుఁ డగుచు.

15198